www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 నవంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'ప్రజా రక్షణ భేరి' ఆటో ప్రచారం

ప్రజాశక్తి-ముత్తుకూరు :ప్రజారక్షణ భేరి ఆటో ప్రచార కార్యక్రమాన్ని శనివారం ముత్తుకూరు మండల కార్యదర్శి గడ్డం అంకయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముత్తుకూరు మండల కేంద్రంలో ప్రజారక్షణభేరి బహిరంగ సభ జరగనుందన్నారు. ఈ బహిరంగ సభలో ప్రజలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువతీ యువకులు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు నక్క రాధయ్య, పెద్దపూడి వెంకయ్య, ఎస్కే సలాం, దుంపల ఏడుకొండలు ఉన్నారు.

ప్రచారాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజా చైతన్యం కోసం..

నేడు, రేపు 'ప్రజా రక్షణ భేరి'

ప్రజా చైతన్యం కోసం సిపిఎం ఆధ్వర్యంలో సాగుతోన్న ప్రజా రక్షణ భేరి నేడు జిల్లాకు రానుంది. రాష్ట్ర రాజకీయ ప్రచార జాతా చేరువతో మూడు చోట్ల నుంచి బస్సు యాత్ర సాగుతోంది. గత నెల 30న కర్నూల్ జిల్లా ఆధోని నుంచి ప్రారంభమైన ప్రజా రక్షణ భేరి నేడు జిల్లాలో అడుగుపెట్టనుంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని చెబుతోన్న ఇక్కడ కార్మికులు, నిర్వాసితులు, స్థానికులు, ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా అధిక ధరలు, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణం, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడం వంటి సమస్యలతో ప్రజా సమస్యలను తెలుసు కోవడంతోపాటు, ప్రజలను చైతన్యం చేసే దిశగా ప్రజా రక్షణ భేరి సాగుతోంది. నేడు,రేపు జిల్లాలో సాగనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తోంది. జిల్లాలో సాగిన అనేక ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించింది. ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రతో రాష్ట్రంలోని ప్రజలను చైతన్యం చేస్తుంది. మూడు జాతాల్లో గత నెల 30న కర్నూల్ జిల్లాలో ఆదోనిలో ప్రారంభమైన బస్సు యాత్ర నేడు జిల్లాకు రానుంది. గూడూరు, సర్వేపల్లి, ముత్తుకూరు, నెల్లూరు, కావలి, కందుకూరు ప్రాంతాల్లో పర్యటించనుంది. స్థానికంగా బహిరంగ సభలు ఏర్పాటు చేశారు.

పలుచోట్ల బహిరంగ సభలు

కృష్ణపట్నం ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాంతంలోని కార్మికులు, నిర్వాసితులు, స్థానికులు, యువత, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లోతుగా అధ్యయనం చేయను న్నారు. జిల్లా విభజన తరువాత పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క పరిశ్రమ రాలేదు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం, ఉపాధి దక్కలేదు. థర్మల్ ప్రాజెక్టులు, కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలు అందడం లేదు. 12 గంటలు పనిచేయి స్తున్నారు. స్థానికులు, నిర్వాసితులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడం లేదు. ఏవరైనా ప్రశ్నిస్తే వేదింపులకు గురిచేస్తున్నారు. రామాయపట్నం పోర్టు నిర్మిస్తున్న ప్రభుత్వం రైతులకు పరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తుంది. ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని 38 మండలాలకు 36 మండలాల్లో కరువు ఛాయలు అలుము కుంటున్నాయి. ప్రభుత్వం ఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదు. దీనికి తోడు సామాన్య, మధ్యతరగతి ప్రజలు జీవన విధానం అస్తవ్యస్తంగా మారింది.అధిక ధరలు ,ఇబ్బం దులకు గురి చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కారణంగా ప్రజలు అనేక రకాల కష్టాలు పడుతున్నారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసు కోవడంతో పాటు, రాష్ట్రంలో జరుగుతోన్న విష యాలను వారికి వివరిం చను న్నారు. ఈనెల 15న విజయ వాడలో జరిగే భారీ బహిరంగ సభలో యాత్ర ముగి యనుంది.

రక్షణ భేరి యాత్ర బస్సు

ప్రవేశిస్తుంది. అక్కడ నుంచి సాయంత్రం 4 గంటలకు సర్వేపల్లి చేరుకుంటుంది. సాయంత్రం 5 గంటలకు ముత్తుకూరు చేరుకొని 6 గంటలకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ జరుగుతుంది. సోమవారం ఉదయం 9 గంటలకు నెల్లూరు నుంచి బయల్దేరి 10 గంటలకు స్థానిక విఆర్‌సి సెంటర్‌లో జరిగే సభలో పాల్గొంటారు. 11 గంటలకు కోవూరు సభ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు కావలి., సాయంత్రం 5 గంటలకు కందుకూరులో జరిగే బహిరంగ నిర్వహిస్తారు. ప్రజారక్షణ భేరి యాత్రలో సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.పి. మధు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, సిపిఎం సీనియర్ నాయకులు వి.కృష్ణయ్య, కె.ఉమామహేశ్వరరావు, దయా, రమాదేవి, ఎం. బాస్కరయ్య, శివ నాగరాణి పాల్గొంటున్నారు.

నేడు, రేపు 'ప్రజారక్షణ భేరి'..!

ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర నేడు జిల్లాకు రానుంది. మధ్యాహ్నం 1 గంటలకు ఉమ్మడి జిల్లాలోని గూడూరులోకి

రక్షణ భేరి సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్(ఫైల్)

విజయవంతం చేయండి : మూలం రమేష్

సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరి యాత్రను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. సర్వేపల్లి, ముత్తుకూరు, నెల్లూరు, కోవూరు, కావలి, కందుకూరు ప్రాంతాల్లో సాగే యాత్రను ప్రజలు విజ యవంతం చేయాలని కోరారు. జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్య లను అడిగి తెలుసుకొని, ప్రజలను చైతన్యవంతం చేస్తార న్నారు. ఈ నెల 15న విజయ వాడలో జరిగే భారీ బహిరంగసభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.


మూలం రమేష్

జెండా ఎగురవేస్తున్న నాయకులు

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 30వ డివిజన్ పరిధిలోని చంద్రబాబు నగర్ ప్రాంతంలో శనివారం డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండే.కోటేశ్వరరావు హాజరై డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘంగా డివైఎఫ్ఐ ఉందన్నారు. యువతి యువకులు భవిష్యత్తులో రాబోయే ఎలక్షన్లలో ప్రధాన పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వాలు ప్రయివేటీకరణ చేయనివ్వకుండా, విభజన హామీల్లో భాగంగా కడప ఉక్కు పరిశ్రమను స్థాపించే విధంగా పోరాడాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8వ తేదీన జరుగుతున్నటువంటి వామపక్ష విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. స్థానిక ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. 18 డివిజన్ పరిధిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ మీటర్ రీడింగ్ (బిల్లింగ్) ప్రతి నెల 7వ తేదీ నాటికి పూర్తి చేయాలని, స్పాట్ బిల్లింగ్ ద్వారానే బిల్లింగ్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో మాన్యువల్ బిల్లింగ్ చేయరాదని విద్యుత్ సంస్థ ఫైనాన్స్ విభాగం డైరెక్టర్ ఏవిఎన్ బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన టౌన్ -1, టౌన్-2 విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు, ఏఏ పనులు ఎవరెవరు చేస్తున్నారు, ఈ విధంగా చేస్తున్నారో నేరుగా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులు దరూ సమయపాలన పాటించాలని, తమ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, జనరల్ మేనేజర్ రెవిన్యూ సురేంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి కలెక్టర్ ఎం.హరినారాయణన్‌ను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వర్చువల్ గా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు జరుగుతున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన, మహిళా ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం అమలు, విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో చేపడుతున్న పనుల పురోగతి, జగనన్నకు చెబుదాం తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి హాజరైన కలెక్టర్ ఎం. హరినారాయణన్ హాజరై మాట్లాడారు. జిల్లాలో గ్రామ, వార్డు స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీలను ఏర్పాటుచేసి బాల్య వివాహాలను అరికట్టేందుకు, నిరోధించేందుకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. డిఆర్ఓ పీడీ సా దారెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డా. పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, డిఇఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఐసిడిఎస్ పిడి హేనా సుజన పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.హరినారాయణన్

'జల్ జీవన్ మిషన్' పనులపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు :జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులను నిర్దేశిత లక్ష్యంలోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ యం హరినారాయణన్ ఆదేశించారు.శనివారం సాయంత్రం తన ఛాంబర్‌లో జెజెఎం పనులను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులకు వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. డిఇ లు వ్యక్తిగత భాధ్యత తీసుకుని అనుకున్న సమయంలోపు పనులు పూర్తి చేయాలన్నారు. సమీక్షలో ఆర్ డబ్ల్యూ ఏస్ ఎస్ ఈ రంగ ప్రసాద్ రావు, డిఇలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి : చేవూరు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పిసిసి పిలుపు మేరకు ఇందిరాభవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సి.వి శేషారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్ళపల్లి.సురేష్ బాబు హాజరైయ్యారు. చేవూరు దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల సమస్యల పక్షాన నిలబడి పోరాడి తనతో పాటు కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్నందుకు నాయకులకు ముఖ్యంగా కార్యకర్తలకు అభి నందిస్తున్నట్లు తెలిపారు. పిసిసి ఉపాధ్యక్షులు సివి శేషారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఎలాంటి కార్యక్రమం చేపట్టిన అందుకు తమ సహకారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. పీసీసీ అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్ బాబు, డిసిసి ఉపాధ్యక్షుడు తలారి. బాలసుధాకర్,నియోజకవర్గ ఇన్చార్జీలు షేక్.ఫయాజ్, చింతల. వెంకట్రావు ,దుద్దుకూరు.రమేష్ నాయుడు,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్, ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడు రాజా,మహిళా అధ్యక్షురాలు అన్నం.లత రెడ్డి,మైనార్టీ అధ్యక్షుడు షేక్. అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చేవూరు దేవకుమార్‌రెడ్డి

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణ వైసిపి కార్యాలయంలో ఉలవపాడు మండ, చాకిచర్ల గ్రామానికి చెందిన పున్నేపల్లి సుధాకర్ కు రూ 2 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంఎల్‌శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు.

కందుకూరు :కందుకూరు మండలము, కోవూరు గ్రామానికి చెందిన చిమ్మిరి రమాదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,60,000 ఎంఎల్‌సి తూమాటి మాధవరావు సిఫార్సు చేసి మంజూరు చేయించారు. సదరు చెక్కును తూమాటి మాధవరావు తరపున కందుకూరు పట్టణ వైఎస్సార్సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు వాకా రాజారెడ్డి లబ్ధిదారునికి అంజేయడమైనది. ఈ విషయమై, లబ్ధి దారురాలు చిమ్మిరి రమాదేవి తూమాటి మాధవరావుకు కతజ్ఞతలు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవలు

కందుకూరు :ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో దాతల సహాయంతో పేదలకోసం కందుకూరులో నిస్సహాయులైన వద్ధులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు,అరటి పండ్లు అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జి అయూబ్ ఖాన్ పఠాన్ షంషఉద్దీన్ పాల్గొన్నారు.

పేదలకు భోజనాలు

ప్రజాశక్తి-కందుకూరు : పేదవారి ఆకలి తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శనివారం గుర్రం సింగయ్య గుప్తా,నిర్మలాదేవి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. గుర్రం సింగయ్య గుప్తా,నిర్మలాదేవి ఉన్నారు.

కోటు రాధాకృష్ణ మృతి

ప్రజాశక్తి-కందుకూరు : గౌతమ్ బుద్ధ పిరమిడ్ ధ్యాన మందిరం కేంద్రం పిరమిడ్ వ్యవస్థాపకులు , జాతీయ మానవ హక్కుల సంఘం, యాంటీ కరప్షన్, యాంటీ క్రైమ్ బ్యూర్ ఆఫ్ ఇండియా నెల్లూరు జోనల్ డైరెక్టర్, కోటు. రాధాకష్ణ(63) గుండెపోటుతో శుక్రవారం మతి చెందారు. రాధాకష్ణ తండ్రి రాఘవయ్య తహశీల్దార్‌గా పనిచేశారు.

అంకమ్మ తల్లి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయాన్ని దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ ఛైర్మన్ కెవిఎల్ హరినాథ్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి వారి వెంట పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణంలోని 1వ వార్డు యర్రగుంటపాలెంలో నూతనంగా నిర్మించిన కోదండ రామస్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు తుమాటి ప్రసాద్, ముచ్చు వేణు, ధనికుల ప్రసాద్, ముచ్చు నరసింహ, ముచ్చు దత్తాత్రేయ, ముచ్చు కోటయ్య, దాసరి కష్ణ, ముచ్చు బాలకోటయ్య ఉన్నారు.

నేటి నుంచి 'ఉల్లి' విక్రయాలు

ప్రజాశక్తి-కందుకూరు

ఉల్లి ధరలు బహిరంగ మార్కెట్ లో పెరిగినందున ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ధరలు నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకుంటునార్డు. ఈ మేరకు పట్టణంలోని రైతుబజార్‌లో విక్రయాలు జరపనున్నారు. ఎర్రగడ్డ లను రూ 42 కేజీ వ్యవసాయ మార్కటింగ్ శాఖా విక్రయించునుంది.

'మెడికవర్'లో బోన్‌మారోట్రాన్స్‌ప్లాంట్ చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని మెడికవర్ వైద్యశాల కేన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగంలో ప్రప్రథమంగా నిర్వహించిన బోన్‌మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స విజయవంతంగా చేసినట్లు మెడికవర్ కేన్సర్ ఇన్స్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు భార్గవి రెడ్డి, హాస్పిటల్ వైస్-ప్రెసిడెంట్ మహేశ్వర రెడ్డి, మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రంగరామన్ పేర్కొ న్నారు. శనివారం మెడికవర్ వైద్యశాల సమావేశ మందిరంలో వారు మీడియాతో మాట్లాడారు. ఇందుకూరుపేట మండలానికి చెందిన నెల్లూరు తిరుపాలు అనే వ్యక్తి గత 5 ఏళ్లుగా లింఫోమా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతు పలు వైద్యశాలల్లో చికిత్సలు తీసుకు న్నాప్పటికీ ఫలితం లేదన్నారు. తమ ఇన్సిస్టిట్యూట్‌ను సంప్రదిం చారన్నారు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రంగరామన్ కేన్సర్ రోగుల్లో 10 శాతం మందికి చికిత్స తీసుకున్నప్పటికీ లాభం ఉండదన్నారు. అటువంటి కేన్సర్లకు హైడోస్ కీమోథెరపీ నిర్వహించి బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స నిర్వహించి రోగిని సంపూర్ణ ఆరోగ్య వంతుడిగా తీర్చిదిద్దవచ్చుని కుటుం బసభ్యులకు తెలిపామన్నారు. వాస్తవానికి ఈ చికిత్సకు 20 నుంచి 25 లక్షలు ఖర్చు అవుతుందని, రోగి ఆర్థిక పరిస్థితిని గుర్తించిన వైద్యులు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చికిత్స అందజేస్తా మనిచెప్ప డంతో వారు అంగీకరించారన్నారు. దీంతో ఎంతో క్లిష్టమైన బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స ను రోగికి విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అంకాలజీ వైద్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -సైదాపురం :ప్రజలు సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలని సైదాపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, డాక్టర్ జనార్దన్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నామన్నారు. వాతావరణం లో మార్పులు చోటుచేసుకుం టుండటంతో వ్యాధులు వచ్చే అవకాశముందన్నారు. జ్వర పీడితుల సంఖ్య పెరుగుతుందని, రోజుకు పది నుంచి, ఇరవై మంది వరకు జ్వర పీడితులు వైద్యశాలకు వస్తున్నారన్నారు. వారందరికీ సరైన వైద్యసేవలు అందించ ˇడంతోపాటు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

తహశీల్దార్‌తో అటవీ అధికారి భేటి

పజాశక్తి -కలువాయి :మండల కేంద్రమైన కలువాయి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వర్ణను రాపూరు అటవీ రేంజర్ రవీంద్ర బాబు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా జగనన్నకు చెప్పుకుందాం కార్యరకమంలో రిజర్వ్ పారెస్ట్, అటవీ రెవెన్యూ పోరంబోకు భూములకు సంబంధించి ప్రజలకు పట్టాలు ఇచ్చే విషయంపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా రేంజర్ మీడియా తో మాట్లాడుతూ రిజర్వ్ పారెస్ట్, అటవీ రెవెన్యూ పోరంబోకు భూములను వ్యవ సాయ యోగ్యం కోసం పట్టాలు ఇచ్చేందుకు కుదరదన్నారు. అటవీ రెవిన్యూ పోరంబోకు భూములో రెవెన్యూ, అటవీ శాఖలు నిర్వహణ చేయాలిసి ఉందన్నారు. అధికారులు ఓ బాలాజీ, సిబ్బంది జనార్దన్, భేష్ క్యాంపు సిబ్బంది పెంచలయ్య ఉన్నారు.

'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండల పరిధిలోని మాలకొండ పుణ్యక్షేత్రంలో ఉన్న మాల్యాద్రి లక్ష్మీనరసిం హస్వామి ఆలయం శనివారం భక్తుల సందడి నెలకొంది. భక్తుల ద్వారా రూ. 75, 8743 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం పర్యవేక్షణ అధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్తరం ద్వారా రూ. 8. 300 కుంకుమార్చన ద్వారా రూ. 25720 వివాహాల ద్వారా రూ. 7 వేలు, తలనీలాల ద్వారా రూ. 36925 , వాహన పూజల ద్వారా రూ. 4040 ప్రత్యేక దర్శనం, విరాళాలు తది తరాల ద్వారా రూ. 203484 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి ప్రత్యేక పూజలు

మండంలోని మాలకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి దంపతులు దర్శించుకున్నారు.వారికి ఆలయ అధికారులు వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జి దంపతులు నరసింహ సుదర్శన యోగం లో పాల్గొన్నారు అష్టోత్తర ప్రత్యేక పూజలు చేశారు. హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి మాట్లాడుతూ ఆలయ ప్రకతి సౌందర్యం చాలా బాగుందన్నారు. అనంతరం హైకోర్టు జడ్జి జ్యోతిర్మయికి కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. ఆమె వెంట ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాసరావు జిల్లా జడ్జిలు సబ్జెక్టులు కందుకూర్ సబ్ కలెక్టర్ శోభిక, డిఎస్పి రామచంద్ర గుడ్లూరు సిఐ సుబ్బారావు, వలేటివారిపాలెం ఎస్క్మి బాల మహేంద్ర నాయక్ నాయక్, తహశీల్దార్ సుందరమ్మ ఉన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయికు స్వామి ప్రతిమ అందజేస్తున్న కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక

గుడ్లూరులో చిరు జల్లులు

ప్రజాశక్తి-గుడ్లూరు :ఈశాన్య రుతుపవనాలు కారణంగా శనివారం చిరుజల్లులు కురిసాయి. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకి కొంతమేర ఊరట కలిగినట్లు రైతులు తెలిపారు. భారీ వర్షం కురిస్తే తప్ప రాళ్లపాడు ప్రాజెక్టు రిజర్వాయర్ కింద వరినట్లు వేసే పరిస్థితి లేదని రైతులు తెలిపారు. వరిసాగు వేయడానికి అదును దాటినా నేలలు ఇంకా పదులు కావడం లేదని రైతులు నిరాశ వ్యక్తం చేశారు.

కందుకూరు : కందుకూరు డివిజన్లో రెండు రోజులుగా వర్షపు జల్లులు కురు స్తున్నాయి. మొన్నటి వరకు ఎండలతో మండిన కందుకూరు డివిజన్లో శుక్రవారం రాత్రి నుంచి వర్షం జల్లులు కురుస్తున్నాయి. శనివారం వేకువ జామున వర్షం కురిసింది. మిగిలిన మండలాలతో పోలిస్తే ఉలవపాడు, గుడ్లూరు, వలేటివారిపాలెం మండలాల్లో జల్లులు కాస్త ఎక్కువగా పడుతున్నాయి. కందుకూరు డివిజన్లో మొత్తం 81.2 ఎమ్ ఎమ్ వర్షం కురిసింది. వలేటివారిపాలెం మండలంలో 15.8ఎంఎం, కందుకూరు మండలంలో 74 ఎంఎం, లింగసముద్రం మండలంలో 8.8 ఎమ్ ఎమ్, గుడ్లూరు మండలంలో పశ్చిమ 18.8 ఎం ఎం ,ఉలవపాడు మండలంలో 22 .4 ఎంఎం, కొండాపురం మండలంలో 8.2 ఎమ్ ఎమ్ వర్షం నమోదైంది. వరికుంటపాడు మండలంలో వర్షం పడలేదు.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణం 14, 17 వార్డుల పరిధిలోని తూర్పు వడ్డెపాలెం ప్రాంతంలో టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి శనివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టోలోని పథకాలను నాగేశ్వరరావు ఇంటింటా ప్రజలకు వివరిం చారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలేనన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు లాంటి హామీలన్నీ గాలికి వదిలేసారని విమర్శించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసులు, పార్టీ నాయకులు గుమ్మడి బ్రహ్మయ్య, నాయకులు గల్లా రమణయ్య, కాకుమాని శ్రీనివాసులు, కుంచాల సురేష్, కత్తి జయరాం ఉన్నారు.

దళితులకు రక్షణ లేదు : సిపిఐ

ప్రజాశక్తి - కందుకూరు : రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసుల వేధింపులను ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం కోటారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. ఆయా వర్గాల నిధులను ఈ ప్రభుత్వం దారి మళ్లిస్తూ వీరికి తీరని అన్యాయం చేస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. దళితులకు మేనమామ అని చెప్పుకొనే జగన్మోహన్ రెడ్డి దళితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పొంతగని మాధవ పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ నిర్వహించారు. గాయత్రి డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఓటర్ నమోదు ఆవశ్యకత గురించి కళాశాల విద్యార్థులకు ఆయన వివరించారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు, నిండుతున్నవారు గానీ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని మనోహర్ తెలిపారు. డిసెంబర్ 9 తేదీ నాటిక ఓటర్ నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల డైరెక్టర్ భరద్వాజ్, ప్రిన్సిపాల్ గీతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమానికి గాయత్రి కళాశాల తరపున పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న కమిషనర్ మనోహర్

స్కానింగ్ సెంటర్లలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో పలు ప్రయివేట్ వైద్యశాలల్లోని స్కానింగ్ సెంటర్లలోని విభాగాలను 'డిస్ట్రిక్ట్ లెవల్ మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సభ్యులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఆదేశానుసారం శనివారం నగరంలోని సిద్ధార్థ నర్సింగ్ హోం, వేద హాస్పిటల్, పలు స్కానింగ్ సెంటర్లను ఈ కమిటీ సభ్యులు మొదటి అదనపు జిల్లా జడ్జి జి.కబర్థి ఆధ్వర్యంలో డిఎల్ఎసి సభ్యులు జిజిహెచ్ గైనకాలజిస్టు , హెచ్ఒడి డాక్టరు గీతా లక్ష్మి, పిసి అండ్ పిఎన్‌డిటి జిల్లా ప్రోగ్రామ్ అధికారులు బి.శ్రీనివాసరావు, కె.కనకరత్నం తదితరులు సందర్శించారు.

క్రీడలతో భవితకు బాటలు

- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

క్రీడాకారులతో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

నెల్లూరు జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు వేదికగా ఆత్మకూరు నిలవడం ఎంతో గర్వంగా ఉందని, గ్రామీణ ప్రాంత ప్రతిభ గల క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, విద్యార్థినులు క్రీడల్లో అత్యుత్తంగా రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్ -14, -16, -19 బాల్‌బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభోత్సవానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చదువులతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థినులు అత్యుత్తమంగా రాణిస్తున్నారని, తన కుమార్తెలు సైతం క్రీడాకారిణులుగా రాణిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మరిన్ని రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు నిర్వహించేలా నిర్వాహకులు చూడాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులు రాణించే కబడ్డీ పోటీలు ఇక్కడ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో అండర్ -14, -16, -19లలో విజయం సాధించిన జట్లకు రూ.లక్ష వంతున నగదు బహుమతిని అందజేస్తానని ఎంఎల్ఎ ప్రకటించడంతో పీడీలు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర నలుమూలల నుండి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు హాజరైన జట్ల క్రీడాకారిణులను జిల్లాల వారీగా ఎంఎల్ఎ మేకపాటి పరిచయం చేసుకుని క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలంటూ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఎంఎల్ఎ స్వయంగా బాల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, ఐవి రమణారెడ్డి, కౌన్సిలర్లు చెరుకూరు, కామాక్షయ్య నాయుడు, కొప్పోలు రమాదేవి, వైసిపి నాయకులు జమీర్, చిన్నపరెడ్డి, ముజ్జు, అనంతలక్ష్మి, గేమ్స్ ఆర్గనైజర్ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి వంటపాత్రలు సిద్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్న మధ్యాహ్న భోజన వంట పాత్రల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. శనివారం జిల్లా ఉన్నత పాఠశాల గండిపాలెం ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు జిల్లా ఉన్నత పాఠశాల గడ్డంవారిపల్లి ప్రధానోపాధ్యాయులు ఎ.మాలకొండయ్య ఉదయగిరి మండలంలోని అన్ని పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన వంట పాత్రలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మండలంలోని మొత్తం 59 పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రల కిట్స్ ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి ఎ, బి, సి, డి, ఫ్ మొత్తం 5 కేటగిరీలుగా సరఫరా చేశామన్నారు. ఈ కిట్స్‌లో వంట పాత్రలు, మూతలు, డీసులు, హస్తాలు, గరిటలు ఉంటాయని ప్రభుత్వం వారు సరఫరా చేసిన ఈ జగనన్న మధ్యాహ్న భోజన వంట పాత్రల కిట్స్‌ను సోమవారం నుండి ప్రతి పాఠశాలకు సరఫరా చేస్తామన్నారు. ఎంఇఒ కార్యాలయ సిబ్బంది, క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ పాల్గొన్నారు.

బిఎల్ఒలతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో ఓటు నమోదుపై శనివారం బిఎల్ఒలతో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత సమావేశం నిర్వహించారు. యువతకు ఓటు నమోదుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను బిఎల్ఒలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 4, 5 తేదీలలో పోలింగ్ బూత్‌లలో జరిగే ఎలక్షన్ ప్రత్యేక క్యాంపులను పకడ్బంధీగా నిర్వహించాలని సూచించారు. 18 నుండి 21 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఎలక్షన్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సంగం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులు పరిశీలించారు. తహశీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, ఆర్ఐ రాజ నారాయణ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ (యు.యస్.) వారి సహకారంతో శనివారం 3వ వార్డులో నివసిస్తున్న నల్లమల భారతీ ఒంటరి మహిళకు నిత్యావసర సరుకులు, సుమారు ఆరు నెలలకి పైగా సరిపడా బియ్యం, రూ.10వేలు విలువ చేసే ప్రొవిజన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 1టౌన్ ఎస్.ఐ. జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఈ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ సహృదయ ఫౌండేషన్ (యు.యస్) చైర్మన్ బిందు సౌజన్యంతో అర్హులైన అభాగ్యులైన ఒంటరి మహిళను గుర్తించి వారికి నిత్యావసర వస్తువులు అందిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ కార్యదర్శి కమల్ కుమార్, వలంటీర్ అజీమాబేగం పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకుంటాం..

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : మనోవేదనతో బలవన్మరణానికి చెందిన రౌతు వినయ్ (21) కేసులో బాధ్యులు ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని ఆర్‌టిసి డిపో సమీపంలో వారం రోజుల క్రితం స్కూటర్ మెకానిక్ షాపుల మధ్య జరిగిన వివాదం ఈ గొడవకు దారితీసిందని తెలిపారు. ఈ క్రమంలో ఇరువర్గాలు పోలీసులను ఆశ్రయించి వారిరువురు రాజీ చేసుకుని వెళ్లిపోయారన్నారు. సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత ఓ మెకానిక్ షాపులో వినయ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో వివాదానికి అతను చనిపోవడానికి సంబంధం ఉందని సోషల్ మీడియాలో వార్తలు రావడం, దానిని హిందూ-ముస్లిముల గొడవలుగా వర్ణిస్తూ మీడియాలో సమాచారం రావడం జరిగిందని ఇది సమంజసం కాదని డిఎస్‌పి తెలిపారు. సంఘటన జరిగినప్పుడు ఇరువర్గాలు ఒప్పందం మేరకు రాజీ కుదిరించుకొని ఇక్కడ నుండి వెళ్లిపోవడం జరిగిందని, అందువల్ల ఆత్మకూరు పోలీసులకు ఈ సంఘటనతో సంబంధం లేదని తెలిపారు. వినయ్ బుచ్చిరెడ్డిపాలెంలో మృతి చెందడంతో అక్కడ కేసు నమోదు చేస్తారని పేర్కొన్నారు. దర్యాప్తులో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని, అపోహలకు లోను కావద్దని తెలిపారు. ఇది మతపరమైన ఘర్షణ కాదని వివరించారు. కార్యక్రమంలో సిఐ వేణు, ఎస్ ముత్యాలరావు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఆర్‌డిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మహిమలూరు, రామస్వామిపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిమ లూరు, రామస్వామిపల్లిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆర్‌డిఒ మధులత పర్యవేక్షించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జగదీష్ బాబు, ఆర్ఐ పృథ్వీ, తదితరులున్నారు.

హమాలీ కార్మికుల పోరాట విజయం

- చర్చలు సఫలం - కార్మికుల డిమాండ్లను అంగీకరించిన యాజమాన్యం

మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు

ప్రజాశక్తి-కోవూరు

తమ పనికి తగిన కూలీ ఇవ్వాలంటూ గత 40 రోజుల నుంచి హమాలీ కార్మికులు నిర్వహించిన సమ్మెలో పోరాట విజయం సాధించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని ఇనమడుగు సెంటర్ పరిసరాలలో బి.డబ్ల్యు.సి, ఎన్.డి.ఆర్, ఎం.వి.ఆర్, చౌదరి బ్రదర్స్ సంస్థలకు చెందిన ప్రయివేటు గోదాములు న్నాయని తెలిపారు. ఎరువులు, బియ్యం, పెయింట్స్, మొదలగు వస్తువులు నిల్వ చేయడం, ఎగుమతులు దిగుమతులు చేయడం జరుగుతుంటాయన్నారు. ఈ గోదాములలో గత 40యేళ్ల పైనుంచి ఇనమడుగుసెంటర్, చుండుగుంట, తూర్పు అరుంధతీయవాడ, చెర్లోపాలెం మొదలగు స్థానిక దళితవాడలకు చెందిన 100 మందికి పైగా హమాలీ కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోకపోవడం వల్ల అతి తక్కువ కూలి రేట్లు అమలు జరిగేవని, బిహార్, జార్ఖండ్, ఒరిస్సా మొదలగు బయట రాష్ట్రాల నుంచి హిందీ కార్మికులు వచ్చే పని చేసేవారన్నారు. స్థానికులకు తక్కువ పని ఇచ్చేవారని తెలిపారు. ఈ పరిస్థితులలో ఇనమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధంగా ఏర్పాటు చేసుకొని గత 40 రోజుల నుంచి సమ్మెలోకి కార్మికులు దిగారని తెలిపారు. 10 రోజుల నుంచి శిబిరం వేసి ఆందోళన ప్రారంభించామన్నారు. శాంతియుతమైన పద్ధతుల్లో తమ నిరసన చేపట్టారని తెలిపారు. అనేక ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, రాజకీయ పక్షాలు కార్మికుల పోరాటానికి సంఘీభావం, మద్దతు తెలిపాయన్నారు. హమాలీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యాజమాన్యం అనేక రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ వాటికి లొంగకుండా కార్మికులు ఐక్యంగా నిలబడడంతో యాజమాన్యం విధిలేని పరిస్థితుల్లో దిగిరాక తప్పలేదన్నారు. చర్చలు సానుకూలంగా జరిపి సమస్యలు పరిష్కరించిన యాజమాన్యానికి కార్మిక సంఘం ధన్యవాదాలు తెలిపిందన్నారు.

యాజమాన్యం - కార్మికుల మధ్య జరిగిన ఒప్పంద వివరాలు :

ఇనమడుగు సెంటర్ గోదాములలో స్థానికులకే పని కల్పిస్తారని తెలిపారు. గతంలో యజమానులు తీసుకుంటున్న లారీ మామూలు ఇక మీదట హమాలీలకు ఇస్తారని తెలిపారు. అన్ని రకాల బస్తాలపై వివిధ రకాలుగా కూలీలు పెంచడం జరిగిందన్నారు. ఇంకా అనేక డిమాండ్లపై కార్మిక వర్గం పెట్టిన ప్రతిపాదనలను యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. అదే స్థాయిలో పనిని ఎప్పటికప్పుడు ఇబ్బంది లేకుండా యాజమాన్యానికి అందించడానికి కార్మిక వర్గం బాధ్యత వహించాలన్నారు. ఇంకా అనేక విషయాలపై ఇరువురి మధ్య సఖ్యత ఒప్పందం కుదిరిందన్నారు. ఈ సందర్భంగా ఇనుమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోవూరు సిపిఎం కార్యాలయంలో మీడియా, పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యతులో కార్మిక ఉద్యమాలు విజయవంతం కావాలని, అనేక హక్కులు రాయితీలు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, మండల కార్యదర్శి గండవరపు శేషయ్య ప్రసంగించారు. సిఐటియు నాయకులు దామోదర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, ఇనమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదెయ్య, మధు, చింటూ, వెంకయ్య, తదితరులున్నారు.

తుమ్మలపెంట రోడ్డు దుస్థితిపై టిడిపి ధ్వజం

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శనివారం తుమ్మలపెంట రోడ్డు దుస్థితిపై ధ్వజమెత్తారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి, పార్టీ శ్రేణులతో కలిసి బురదలో నడుస్తూ, వాహన దారులను పలకరిస్తూ, రోడ్డు దుస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ తుమ్మలపెంట రోడ్డును చూస్తుంటే నరకానికి దారి ఇది.. అన్నట్లుగా కనిపిస్తోందన్నారు. ఎన్నిసార్లు ప్రశ్నించినా ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు తీసుకోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నిత్యం వేలాదిమంది ప్రజలు ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నారని, నేషనల్ హైవేకు దగ్గరగా ఉందని, మత్స్యకారులకు అత్యవసరమైన రోడ్డుగా, అలాగే పర్యాటక కేంద్రానికి వెళ్లే రోడ్డు కాబట్టి దానిని త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణంపై ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎందుకు ఆటంకం కలిగిస్తున్నారో అర్థం కావడం లేదని, అభివృద్ధిపై శాసనసభ్యులు మాట్లాడలేక టిడిపి అభివృద్ధి అడ్డుకుంటుందని చేతకాని మాటలు మాట్లాడడం సమంజసం కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, పోతుగంటి శ్రీకాంత్, దావులూరు దేవకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కుల్లూరు అశ్విని, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సిఎంతో ఎంజిఆర్ స్మృతివనం ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి

మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరుతో రూ.7కోట్ల అంచనాతో ఏర్పాటు చేయనున్న ఎంజిఆర్ స్మృతివనాన్ని ఆయన రెండో వర్ధంతి ఫిబ్రవరి 21న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారని మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి స్మృతివనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.ఏడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. స్మృతివనం పూర్తయితే మంచి సందర్శన ప్రదేశంగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రేమతో వ్యవసాయ కళాశాలకు మేకపాటి గౌతమ్ రెడ్డి పేరును పెట్టారని రాబోయే రోజుల్లో వ్యవసాయ కళాశాల వ్యవసాయ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. 2024లో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధికంగా 25 మంది ఎంపిలను సాధించుకుంటామని కేంద్రంలో హంగ్ పార్లమెంటు ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 25మంది ఎంపిలను సాధించుకున్న తర్వాత ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంలో ఏ హామీలు అయితే కేంద్రం ఇచ్చి ఉందో ఆ హామీలను సాధిస్తామని ముందుకు వస్తే వారికే మద్దతు ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యంతో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావస్తుందని తెలిపారు. మరో రెండు వందల మీటర్లు పని మాత్రమే ఉందని ఆ ప్రాజెక్టు పూర్తయితే ఉదయగిరి నియోజకవర్గంలో 70వేల ఎకరాల భూమి సాగుబడిలోకి వస్తుందన్నారు. పోలవరం పూర్తయితే ఆ నీరు నెల్లూరు జిల్లా లో ఇవ తడు తెచ్చుకోగలుగుతున్నాం. కృష్ణపట్నం రైతాంగం ఉంది సాగుకి యోగ్యమైన భూములు ఉన్నాయని నీటి లభ్యత ఒక్కటే లేదని ఆ కొరత కూడా త్వరలో తీరిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఎంపిపి కేసినేని ఓబులేరెడ్డి, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి, అక్కి భాస్కర్ రెడ్డి, వెంగళరెడ్డి, కృష్ణారెడ్డి యువనాయకులు షర్మద్దీన్, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-ఉదయగిరి : ఓటర్ నమోదులో చేర్పులు మార్పులను చేసుకోవడానికి జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి సూచనలతో మొదటి రోజు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బిఎల్ఒలు నిర్వహించారు. శనివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన 43, 44 పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఒ అరబ్ నూతన ఓట్లను వాటర్ నుండి దరఖాస్తులను సేకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన యువతే యువకులు ఉపయోగించుకోవాలన్నారు. కుటుంబాల వారీగా ఓటర్లు ఒకే పోలింగ్‌లో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆదివారం జరిగే ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ నాయకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రతిఒక్కరికీ అందుబాటులో ప్రభుత్వ సేవలు

- బోయలచిరువెళ్లలో సచివాలయం, ఆర్‌బికెలను ప్రారంభించిన ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గతంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి మండల కేంద్రాలకు వచ్చేవారని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ప్రభుత్వ సేవలు తీసుకొచ్చారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బోయలచిరువెళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించి గ్రామ ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సచివాలయాల ద్వారా వివిధ శాఖల సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుచూపుతో ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశ విదేశాల్లో ఖ్యాతి గడించిందన్నారు. రైతుల సంక్షేమం ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు బాగుపడాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు, విత్తనాలు, రైతులకు అవసరమైన వివరాలు అన్ని అందుబాటులో ఉంటాయని, ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రం, సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సేవలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, బట్టేపాడు చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సర్పంచులు బొలిగెర్ల వెంకటేశ్వర్లు, సతీష్, కేత రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఆత్మకూరు మండలం బట్టేపాడు గ్రామానికి చెందిన పులిమి సుధాకర్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.60వేలు మంజూరైంది. అదే విధంగా బొట్లకర్ర పాడుకు చెందిన గాలి బుజ్జమ్మకు రూ.65వేలు, కరటంపాడు గ్రామానికి చెందిన పి జలనీ బేగంకు రూ.55 వేలు మంజూరు కావడంతో బోయలచిరువెళ్ల సచివాలయం వద్ద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సమస్యలు తెలుసుకుంటున్న మాలేపాటి

ప్రజాశక్తి-కావలి : కొనదిన్నె గిరిజన కాలనీలో గిరిజనులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు మున్సిపల్ అధికారులను కోరారు. శనివారం 6వ వార్డు కొనదిన్నె గిరిజన కాలనీలో మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికసంఖ్యలో చేరుకున్న టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. ప్రజలతో మాట్లాడి బాబు భవిష్యత్తుకు గ్యారెంటీలో పేర్కొన్న అంశాలను తెలియజేస్తూ... రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ప్రజలకు సంవత్సరానికి తెలుగుదేశం పార్టీ ఇచ్చే ఆదాయాన్ని తెలియజేస్తూ, బాండు రూపంలో వారికి అందించారు. అనంతరం అక్కడి ప్రజల తో "రచ్చబండ" కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో నీటి సమస్యపై ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో అక్కడినుండే మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. వారంలోగా తాగునీటి పరిష్కారం కాకపోతే మున్సిపల్ ఆఫీసుకు కాలనీ వాసులు తరలి రావాల్సి వస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు కత్తి సుధాకర్, ఇండ్ల మల్లికార్జున, కళ్యాణ్, చలంచర్ల సీనయ్య, సాంబయ్య, భాను ప్రసాద్, మల్లవరపు బుజ్జమ్మ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

డివిజన్ పరిధిలోని నాణ్యవంతమైన విద్యుత్‌ను అందించాలని ఎపిఎస్‌పి డిసిఎల్ డైరెక్టర్, టెక్నికల్ ఎన్.వి.ఎస్.సుబ్బరాజు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నెల్లూరుపాలెం 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆత్మకూరు డివిజన్ పరిధిలోని డివిజన్‌స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని నాణ్యమైన అంతరాయం లేని సరఫరా చేయాలని ట్రాన్స్‌ఫార్మర్లను కాలిపోకుండా చూసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.జనార్ధన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సురేష్, డివిజన్ పరిధిలోని ఏఈలు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు పంచాయతీలో ఉన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవస్థాన ప్రధాన అర్చకులు కుమారస్వామి, ఆలయ నిర్వాహకులు గోను సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ప్రతీ శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించే వారు ముందుగా ఆలయ కమిటీ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా దేవస్థానం ఆవరణలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు, దాతలు ఎవరైనా ఉంటే ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం అయినందున భక్తులు భారీగా స్వామి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వితపు కుమారస్వామి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దర్శనం సకల శుభాలకు సంకేతమన్నారు. శనివారం రోజున దగ్గరలో ఉన్న పామూరు పట్టణం నుంచి భక్తులు భారీగా స్వామి ని దర్శించుకుంటారని ఆయన తెలిపారు.

జిల్లాను పలకరించిన వర్షం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో పలు మండలాల్లో పంటలు సాగుబడి చేసేందుకు నీరు అందుబాటులో లేదని, మరి కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తాగేందుకు నీరు సరఫరా లేని తరుణంలో జిల్లాను వర్షం పలకరిస్తుంది. గడిచిన రెండు, మూడు రోజుల నుంచి జిల్లాలో పలు ప్రాంతాల్లో నామమాత్రపు జల్లులు కురుస్తున్నాయి. జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని జలదంకి, కొండాపురం, కలిగిరి, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడు ప్రాంతాలతో పాటు కందుకూరు, కందుకూరు ప్రాంతంలోని ఐదు మండలాల్లో, సైదాపురం, రాపూరు, పొదలకూరు, వెంకటాచలం, దగదర్తి, అల్లూరు ప్రాంతాల్లో పంటలు సాగుబడి లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తొందరపడి నారుమళ్లు వేయరాదంటూ నోటిమాటగా ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన నెలకొన్నది. రాజకీయ పార్టీలు, ప్రజలు, ప్రజాసంఘాలు సైదాపురం మండల ప్రాంతంలో మైనింగ్ మాఫియా ఆగడాలకు అడ్డూఅపు లేకుండా పోయిందని, ఖనిజ సంపదను దేశ సరిహద్దు దాటవేసి తమ జేబులు నింపుకుంటున్నారంటూ ఆందోళలకు సిద్ధమయ్యారు. ఈ ఆందోళనలకు తోడు పలు పత్రికల్లో వరుసగా కథనాలు ప్రచురితం కావడం, రాజకీయ పార్టీలు ఏకంగా మైనింగ్ మాఫియాతో కలెక్టర్‌కు సైతం సంబంధాలున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో మైనింగ్ శాఖలో కదలికలు ఏర్పాడ్డాయి. తెల్లరాయిని అక్రమంగా తరలిస్తున్న లారీలను, జెసిబిలను, హిటాచీలను సీజ్ చేసి పోలీసు స్టేషన్లకు తరలించి మ.మ. అనిపించారు. జిల్లాలో గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామంటూ జిల్లా పోలీసు అధికార యంత్రాంగం పత్రికా ప్రకటనలు చేస్తున్నాప్పటికీ ప్రతి నిత్యం జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో కేజీల కొద్ది గంజాయిని పోలీసులు సీజ్ చేస్తూనే ఉన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్న వారిలో ఎక్కువమంది పాత నేరస్తులే కావడం విశేషం. ఎస్ఇబి అధికారులు తాము అదుపులోకి తీసుకున్నామంటూ ప్రకటిస్తున్న వారిలో ఎక్కువ మంది నిందితులు ఇప్పటికే నాలుగు, ఐదు సార్లు గంజాయి అక్రమంగా రవాణా చేస్తు అరెస్టు కాబడి, రిమాండ్‌కు వెళ్లిన వారే ఉంటున్నారు. కావలి ప్రాంతంలో ఆర్‌టిసి డ్రైవర్‌పై కొంత మంది దాడికి పాల్పడటం, దాడికి పాల్పడిన వారు అధికార పార్టీకి చెందిన వారని, ప్రతిపక్షం, కాదు.. కాదు ప్రతిపక్షానికి చెందిన వారే అని అధికార పక్షం ఒకరిపై మరొకరలు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడికి పాల్పడిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో విధిలేని పరిస్థితుల్లో కొంత మందిని మాత్రం పోలీసులు అరెస్టు చేయడం, కోర్టుకు హాజరు పరిచారు. అయితే ఈ ఘటనతో దగ్గర సంబంధం ఉండి, కారణమైన వారిని మాత్రం ఇప్పటి వరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం పలు విమర్శలకు దారి తీస్తోంది. అంతే కాకుండా ఈ ఘటనకు ప్రధాన కారణమైన వారు ఆర్‌టిసి డ్రైవర్ తమ సహచరులను కులం పేరుతో దూషించారని, దానికి సంబంధించిన వీడియోలు ఎందుకు బయటకు రాలేదని, కేవలం తమపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఇటువంటి కేసులు బనాయిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వీడియోలు విడుదల చేశారు. వాస్తవానికి దాడి జరిగిన సమయంలో నిజంగా డ్రైవర్ కులం పేరుతో దూషించి ఉంటే ఆ విషయాన్ని ఆలస్యంగా ఎందుకు బయటపెట్టారని, నిందితులను అదుపులోకి తీసుకొనే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను అరెస్టు చేశామని ప్రకటించుకొనే వారు, సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోలు ఎక్కడవి, ఎక్కడ నుంచి విడుదల చేశారో గుర్తించలేరా అన్న మాటలు వినిపిస్తున్నాయి.

వీక్షణం

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

మాదిగలు మాదిగ ఉప కులాల విశ్వరూపం మహాసభ కరపత్రాలను ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసు దేవరాజు మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం స్థానిక అరుధతీయవాడలో కరపత్రాలను పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి మాదిగ బిడ్డ శ్రేయోభిలాషులు అందరూ నడుం బిగించి 19న హైదరాబాద్‌లో జరిగే విశ్వరూపం మహాసభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ నాయకులు బెజవాడ బాలగరవయ్య, కోఇన్‌ఛార్జి యద్దనపూడి రమణయ్య, పట్టణ నాయకులు మధు, కిరణ్, నల్లిపోగు హజరత్, బకీరు, రాజశేఖర్, ఆనంద్, రాజు, టేలింకేరి, తదితరులు పాల్గొన్నారు.

జనరంజకంగా సిఎం జగన్ పాలన

ప్రజాశక్తి-అనంతసాగరం

చెక్కును అందజేస్తున్న ఎంఎల్ఎ

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన చేస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మండలంలోని లింగంగుంట సచివాలయం పరిధిలో రెండోరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గార్లదిన్నెపాడు, ఇనగలూరు గ్రామాల్లో పర్యటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిర్మాణ విషయమై గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకు రావడంతో పరిష్కరిస్తామని హామీనిచ్చారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం 7వ తేదీన జిల్లా కలెక్టర్‌తో రివ్యూ సమావేశం నిర్వహిస్తున్నామని వారికి హామీనిచ్చారు. పలువురు పాత్రికేయులు తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని ఎంఎల్ఎ మేకపాటికి విన్నవించడంతో పరిశీలించి స్థలం మంజూరుకు కృషి చేస్తానని వారికి హామీనిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరు అయిన ఇనగలూరు గ్రామంలోని శ్రీ మల్లెంకొండేశ్వరస్వామి అంకమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన, ఆలయ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గంలో 58 దేవాలయాలకు రూ.580 లక్షల నిధులు మంజూరు చేయించానని, నియోజకవర్గంలో తొలి దేవాలయ నిర్మాణంలో భాగంగా ఇనగలూరు గ్రామంలో ప్రారంభోత్సవం చేసినట్లు వివరించారు. మిగిలిన దేవాలయాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మండలంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాధితులకు వాటిని అందచేశారు. పడమటికంభంపాడుకు చెందిన ముక్కు వరలక్ష్మి భర్త అనారోగ్యంతో మృతి చెందాడని, వీరికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.4లక్షల చెక్కును, ఉప్పలపాడుకు చెందిన మాదిరెడ్డి విజయశాంతికి మంజూరైన రూ.2లక్షల చెక్కును అందజేశారు. వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఎంఎల్ఎ వారి నివాసానికి వెళ్లిన తిరుపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, పలు శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of the IIIrd Addl. District Judge. Nellore
I.A.No. 462 / 2022
O.S.No. 176 / 2018
Anam Venkatarami Reddy ... Petitioner / Plaintiff
Vs
1. Mahamad Fatha Ahamad
Others ... Respondents / Defendants

Notice to 1st Respondent

Mahamad Fatha Ahamad,
S/o **Nazeerruddin Ahamad,**
Residing at Door No.22-5-75,
Kistal School, Near Kanthar Shwali Darga, Dadivari Street, Nellore.

పై నెంబరు కేసులో పిటిషనరు / వాది మీ మీద పై వారి కోర్టులో ఫైనల్ డిక్రీ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే23-11-2023ది** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.శ్రీనివాసులు రెడ్డి
పిటిషనర్ / వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 458 / 2020
Pakam Nagendra Reddy - Plaintiff
Vs
Sayyad Sandhani Basha - Defendant

Notice

To,
Sayyad Sandhani Basha,
S/o **Jaafar Saheb,** residing at
Flat No.4E, Dheeraj Apartments,
Mini Bypass Road,
Annamayya Circle, Nellore.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే10-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎమ్.ఎస్.వంశీకృష్ణ, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాదితరపు అడ్వకేట్, నెల్లూరు.

CHANGE OF NAME

I, SYED YASMEEN (Old Name) Resident of D. No. 7-4-106, GuruThota,Ranganayakulapet, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have Changed my name as **SYED YASMIN** (New name) W/o.SYED FEROZ.

డాక్యుమెంటు పోయినది

నేను తే.20-10-2023దిన బాలాజీనగర్‌లోని ఆంధ్రా బ్యాంక్ వద్దకు పోవుచుండగా నాకు చెందిన **ఒరిజినల్ విక్రయపత్రం తేది: 21-02-1990 డాక్యుమెంటు నెం.1116/1990** అనగా చెముడుగుంట ఏరియా సర్వే నెం.544 త్రివేణి లేఅవుట్‌లోని ప్లాటు నెం.408 యొక్క ఒరిజినల్ పత్రం పోగొట్టుకున్నాను. కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంటు ఎవ్వరికైనను దొరికిన యెడల ఈక్రింది అడ్రస్సుకు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

కేసరి నిర్మల,W/o జె.సి.ఎస్.అమర్‌నాథ్
డోర్ నెం.23-1-991, రమేష్‌రెడ్డినగర్,
నెల్లూరు-3. సెల్: 92472 56585

టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టడం దారుణం

ప్రజాశక్తి-నెల్లూరు
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలైన సందర్భంగా జలదంకిలో టిడిపి నాయకులు స్వీట్లు పంచుకున్న సందర్భంలో మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావుతో పాటు 21 మందిపై కేసు బనాయించడం దుర్మార్గమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 మందిపై కేసు బనాయించినా కడుపు మంట చల్లారక పక్కన ఇతరులు అనే పదాన్ని జోడించారని తెలిపారు. టిడిపి నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తుంటే జలదంకి ఎస్ఐకు వచ్చిన నష్టమేంటో, అక్కడ ఎవరికైనా టిడిపి నేతల సంబరాలతో ఇబ్బంది కలిగిందా.. ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేశారా.. అనేది తెలియజేయాలన్నారు. వైసిపి నేతలు బస్సు యాత్రల పేరుతో వింజమూరులోని వీధులన్నింటినీ ఇటీవల స్తంభింపజేశారన్నారు. అది పోలీసులకు కనిపించలేదా.. టిడిపి నాయకులతో జలదంకి ఎస్ఐ దురుసుగా ప్రవర్తించిన తీరు బాధాకరమన్నారు. నెల్లూరులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడానికి శాంతి ప్రదర్శన నిర్వహిస్తే తమందరిపై కేసులు పెట్టారన్నారు. ప్రశాంతతకు మారు పేరైన నెల్లూరులో ఏం జరుగుతుందో పోలీసు ఉన్నతాధికారులకు పట్టదా అని పేర్కొన్నారు. ఈ జిల్లాలో ఎస్పిగా పనిచేసి వెళ్లిన ప్రస్తుత డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి స్థానిక శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే భక్షిస్తుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మొదటి నుంచి సౌమ్యుడు, వివాదాలకు దూరంగా ఉండే బొల్లినేని రామారావుపై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలియజేశారు. ఉన్నతాధికారులు స్పందించి జలదంకిలో టిడిపి నేతలపై బనాయించిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలన్నారు.

ఓటరు లిస్టును పరిశీలిస్తున్న దృశ్యం

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
మండలంలోని నరుకూరులో శనివారం ఓటరు జాబితా పరిశీలనా ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్ల (బిఎల్ఒ) మల్లిఖార్జున రావు (విఆర్ఒ), సునీత (ఇంజినీరింగ్ అసిస్టెంట్), రాణి సంయుక్త (మహిళా పోలీసు), పెంచలయ్య (పశుసంవర్ధక శాఖ)లు ఓటరు జాబితా పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల పరిశీలన చేపట్టారు. టీడీపీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, యూనిట్ ఇన్‌ఛార్జి కొణతం. రఘుబాబు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ) లు ఆరికాటి వెంకటేశ్వర్లు, ఆకుల. జయకుమార్ లు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో సైన్స్‌వేర్

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి రూరల్
మండల పరిధిలోని ముసునూరు టోల్‌ప్లాజా వద్ద ఉన్న ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం సైన్స్‌వేర్‌న ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు తలిదండ్రులను సందర్శకులను ఆకట్టుకున్నాయి. కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆయన సతీమణి ఆదిలక్ష్మితో కలిసి ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో సైన్స్‌వేర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి డిఎస్‌పి వెంకటరమణ, ఉపవిద్యాధికారి రాఘవయ్య ముఖ్య అతిథులుగా హాజరై తిలకించారు. సైన్సు పరమైన అంశాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలతో కూడా పిల్లలు అలరించడం విశేషం కాగా తమ విద్యార్థులను అన్నిరంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చంద్రజ్యోతి తెలిపారు. విద్యావేత్త యానాదిరెడ్డి ముఖ్య పరిశీలకుడిగా హాజరై వీరిని అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఆర్ స్కూల్ ఎఒ రమణారెడ్డి, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, ఎఎంసి చైర్మన్ సన్నీబోయిన ప్రసాద్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాషన్స్ మెన్స్ కలెక్షన్స్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
టీడీపీ కార్యకర్త రఫీ... నెల్లూరు నగరం 39వ డివిజన్‌లో ఫ్యాషన్స్ మెన్స్ కలెక్షన్స్ నూతన షాప్‌ను ఏర్పాటు చేశారు. షాప్ ప్రారంభోత్సవానికి... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు విచ్చేసి... షాప్‌ను ప్రారంభించారు. రఫీ...నూతన షాప్‌ను ప్రారం భించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో వీరి వెంట...టీడీపీ నాయకులు, కార్యకర్తలున్నారు.

ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి రూరల్
మండల పరిధిలోని అన్నగారిపాలెం పంచాయతీలో ఉన్న ప్రఖ్యాత ముందర పొట్టెమ్మ గుడిలో ధ్వజస్థంభం ప్రతిష్టతకు దేవస్థాన కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన కావలి నియోజవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో గుంటుపల్లి కృష్ణయ్య, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అలా శ్రీనాథ్, రూరల్ జనసేన నాయకులు వెంకయ్య, రాజేష్, వెంకీ, అగస్టిన్, సురేష్, కార్తీక్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"వాక్ ఫర్ ఫ్రీడమ్"

ప్రజాశక్తి-కావలి: మూవ్‌మెంట్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామ జ్యోతి సొసైటీ వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పలుచోట్ల "వాక్ ఫర్ ఫ్రీడమ్" అనే కార్యక్రమాన్ని ప్రియదర్శిని మహిళామండలి ద్వారా చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అరికట్టడంపై వాక్ ఫర్ ఫ్రీడం అనే కార్యక్రమాన్ని కావలి పరిసర ప్రాంతాల్లోని విద్యా సంస్థలు పాఠశాలల్లో అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను అక్టోబర్ 14వ తేదీ వరకు నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు కూడా వాక్ ఫర్ ఫ్రీడం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు.

ఎలక్షన్ క్యాంపులో తహశీల్దారు తనిఖీ

ప్రజాశక్తి-సంగం
సంగం జెడ్‌పి హైస్కూల్లో బిఎల్‌ఒలు నిర్వహించిన ఎలక్షన్స్ స్పెషల్ క్యాంపును శనివారం తహశీల్దార్ నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటు క్లైమ్‌ల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపులో ఫారం-6 లు 53, ఫారం -8లు 93 వచ్చాయని వెంటనే వాటిని పరిశీలించి పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 4, 5 తేదీల్లో జరుగుతున్న ఎలక్షన్స్ స్పెషల్ క్యాంపును ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 నుండి 21 సంవత్సరంలోపు ఉన్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

విజేతలకు చీరలు బహూకరణ

ప్రజాశక్తి-కావలి
రాష్ట్రవ్యాప్తంగా ఎపిఎస్ ఆర్‌టిసి నిర్వహిస్తున్న డోర్ డెలివరీ మాసోత్సవాలలో భాగంగా శనివారం కావలి కార్గో కేంద్రంలో లక్కీ డిప్ నిర్వహించి ముగ్గురు విజేతలకు విలువైన ఫ్యాన్సీ చీరలను బహుకరించారు. పట్టణానికి చెందిన వస్త్రవ్యాపార ప్రముఖులు మద్దుల నరసింహారావు లక్కీ డిప్ నిర్వహించి విజేతలను ప్రకటించి విజేతలకు బహుమతులు అందజేశారు. పట్టణానికి చెందిన గాధంశెట్టి శ్రీనివాసులు, ఆర్.హరికుమార్, చోడవరం గ్రామానికి చెందిన యు. వెంకట భాగ్యలక్ష్మిలు బహుమతులు పొందారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లా డుతూ కావలి డిపో కార్గో సేవలను అందరి స్తున్న వినియోగదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాసోత్స వాలలో భాగంగా కనీసం 4పార్సెళ్లను బుక్‌చేసిన వినియోగదారుల పేర్లలో ముగ్గురిని ప్రతీ శనివారం లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి విలువైన బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, సెక్యూరిటీ అధికారి కె.కేదరేశ్వర రావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఉద్యోగ సంఘ నాయకులు ఎస్‌కె ఎం మస్తాన్, వెంకటేశ్వర్లు, విజయ్ బాబు, టి.రఘునాథరెడ్డి, కె వి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు
పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో జిల్లాలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవన నిర్మాణాలను నిర్దేశిత లక్ష్యంలోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లను కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లో పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ భవన నిర్మాణ పనుల పురోగతి పై ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ భవన నిర్మాణాల పురోగతి లక్ష్యాలు అధిగమించేందుకు పక్కా ప్రణాళికతో పనిచేయాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలకు ఫినిషింగ్ పనులు పూర్తి చేసి హ్యాండ్‌ఓవర్ సర్టిఫికెట్ ను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణాలను జాప్యం లేకుండా పూర్తిస్థాయిలో నిర్మించేందుకు డిఇలు వ్యక్తిగత బాధ్యత తీసుకుని అనుకున్న సమయం లోపు పనులు పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఇఇ తాతా బాలసుబ్బారావు, కావలి ఇఇ రవికుమార్, ఇంజినీరింగ్ అధికారులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, మోహన్ రావు, గౌతమ్, సురేష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లకు ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్థి పన్ను, మంచి నీటి కుళాయి పన్నులను చెల్లించడంలో జాప్యం చేస్తున్న వాణిజ్య భవనాలను గుర్తించి, స్పెషల్ కలెక్షన్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నామని కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక రవీంద్ర భారతి పాఠశాల, డి.ఆర్.ఉత్తమ్ హోటల్, పావని రెసిడెన్సీ తదితర వాణిజ్య భవనాలను రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన శనివారం డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల బకాయిదారులందరూ పన్నులను బాధ్యతగా చెల్లించి నగరాభివద్ధికి సహకరించాలన్నారు. నగర పాలక సంస్థ నిర్దేశించిన గడువులోగా పన్నులను చెల్లించకపోతే అపరాధ రుసుంతో కలిపి చెల్లించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు, సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి నారాయణ

వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
నెల్లూరు నగర నియోజకవర్గంలోని 39,7,40,5 డివిజన్ల టీడీపీ నాయకులతో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నారాయణ తెలుగుదేశం పార్టీ గెలుపుపై వారికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ... మనందరి టార్గెట్ 2024 అని... ప్రతి ఒక్కరూ టీడీపీ, జనసేన గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రధానంగా వైసీపీ వైఫ ల్యాలను... గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్‌పిటిసి ముప్పాళ్ల విజేత, టిడిపి ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొల్లినేనిపై అక్రమ కేసు పెట్టడం దుర్మార్గం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చే వరకూ చట్టం అందరికీ సమానంగా అమలయ్యేదనీ.. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే వర్తింపచేస్తుచట్టం అధికార పార్టీకి మాత్రం చుట్టంగా మారిందనీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు బెయిలు వచ్చిన సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని జలదంకి మండల కేంద్రంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో ,బాణాసంచా కాల్చారని, ఇతర టిడిపి నాయకులపై సంఘటన జరిగిన మూడు రోజుల తరువాత పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.ఓ వైపు అదే ఉదయగిరి నియోజక వర్గంలో సామాజిక సాధికార యాత్ర పేరుతో వైసిపి వేలాది మందితో ప్రదర్శన చేస్తే వారికి వర్తించని 144 సెక్షన్,పోలీసు యాక్ట్, తెలుగుదేశం నాయకులకు మాత్రం వర్తిస్తుందా అన్నారు.తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్త నుంచి, చంద్రబాబు వరకూ ప్రతి ఒక్కరీ పైన, ఏదొక అక్రమ కేసులు పెట్టడమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జలదంకి పోలీసులు పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.